క్లుప్తంగా

కనులపండువగా సుబ్రహ్మణ్యేశ్వరుని కల్యాణం

మర్రిపాలెం(నాగాయలంక): మర్రిపాలెం-నంగేగడ్డ మార్గం లోని శివనాగరాజ స్వామి ఆలయం వార్షిక వేడుకల సందర్భంగా బుధవారం బ్రహ్మశ్రీ లంక వెంకట చలపతిరావు బ్రహ్మత్వంలో శ్రీవల్లీదేవసేన సమేత సుబ్రహ్మణ్యేశ్వర స్వామి కల్యాణం కనులపండువగా జరిగింది. ఆలయ ధర్మకర్త నిజాంపట్నం నరసింహమూర్తి పర్యవేక్షణలో కల్యాణ క్రతువులో కేతేపల్లి వెంకటేశ్వరరావు, నిజాంపట్నం వెంకటేశ్వరరావు, కైతేపల్లి రేవంత్ జంటలు పీటలపై కూర్చున్నారు. అనంతరం 2500 మంది భక్తులకు అన్నసంతర్పణ జరిపారు.

నాగేశ్వరుని హుండీ కానుకల ఆదాయం రూ.5.30 లక్షలు

పెదకళ్లేపల్లి(మోపిదేవి): మండలంలోని పెదకళ్లేపల్లిలో శ్రీ దుర్గా పార్వతీ సమేత నాగేశ్వర స్వామివారి ఆలయంలో భక్తులు సమర్పించిన కానుకలు హుండీ ద్వారా రూ.5,30,372 ఆదాయం వచ్చినట్లు ఆలయ డీసీ దాసరి శ్రీరామ వరప్రసాదరావు బుధవారం తెలిపారు. దేవస్థాన ప్రాంగణంలో ఎండోమెంట్ ఇన్‌స్పెక్టర్ కె.శ్రీనివాసరావు సమక్షంలో ఉదయం ఆలయంలోని 8 హుండీల కానుకలు లెక్కించారు. 287 రోజులకు గాను ఈ నగదుతో పాటు 2 గ్రాముల బంగారం వచ్చినట్లు డీసీ వివరించారు.

ప్రభుత్వ కళాశాలలను సద్వినియోగం చేసుకోవాలి

చల్లపల్లి: కార్పొరేట్ కళాశాలలకు దీటుగా ఎటువంటి ఫీజులు లేకుండా ఉత్తమ ఫలితాలు సాధిస్తున్న ప్రభుత్వ హైస్కూల్ ప్లస్ కళాశాలలను సద్వినియోగం చేసుకోవాలని ఎంఈఓ-2 పి.వెంకటేశ్వరరావు కోరారు. మండల పరిధిలోని పురిటిగడ్డ హైస్కూల్ ప్లస్‌లో బుధవారం వార్షికోత్సవం నిర్వహించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ ఇటీవల విడుదలైన ఇంటర్ ఫలితాల్లో బైపీసీలో కళాశాల స్థాయిలో ప్రథమ, ద్వితీయ, తృతీయ స్థానాలు సాధించిన విద్యార్థినులు కేతరాజు గుణశ్రీ , పిట్టు పూజితలక్ష్మి, బొల్లా నవ్యలకు బహుమతులు ఇచ్చి ప్రోత్సహించారు. అనంతరం తెలుగు అధ్యాపకురాలు ఓలేటి ఉమాసరస్వతి సహకారంతో సమకూర్చిన రజత పతకాలను విద్యార్థినులకు అందజేశారు. బోటనీ, ఫిజిక్స్ అధ్యాపకులు వై.రాజమహేశ్వరి, సీహెచ్ లక్ష్మి ఉత్తమ ఫలితాలు సాధించిన ఆరుగురికి ఒక్కొక్కరికీ వెయ్యి రూపాయల చొప్పున పంపిణీ చేశారు. కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయులు కేటీఎస్ శర్మ తదితరులు పాల్గొన్నారు.

ఆకుమర్రు పాఠశాల అభివృద్ధికి ఎస్‌బీఐ చేయూత

గూడూరు: ఆకుమర్రు ప్రాథమికోన్నత పాఠశాల అభివృద్ధికి ఎస్‌బీఐ చేయూత అందిస్తుందని బ్యాంకు మచిలీపట్నం ఏజీఎం ఎస్. సుబ్రహ్మణ్యం అన్నారు. బుధవారం ఆకుమర్రు ఎంపీయూపీ పాఠశాలలో జరిగిన కార్యక్రమంలో ఆయన మాట్లాడుతూ ఎస్‌బీఐ ద్వారా సీఎస్ఆర్ నిధులు రూ.5లక్షలతో మరుగుదొడ్లు, వాటర్ ట్యాంకు, బోర్ సిస్టం, కంప్యూటర్ సిస్టం సమకూర్చనున్నట్లు తెలిపారు. పాఠశాలను ఉన్నత పాఠశాలగా అప్‌గ్రేడ్ చేస్తున్నందున అదనపు తరగతి గది నిర్మాణానికి రూ.లక్ష ఇస్తున్నట్లు న్యాయవాది లంకిశెట్టి బాలాజీ ప్రకటించారు. మాజీ సర్పంచి గోపి నాగబాబు అధ్యక్షతన జరిగిన కార్యక్రమంలో ఎస్‌బీఐ చీఫ్ మేనేజర్ సత్యనారాయణ, పాఠశాల ఉపాధ్యాయులు, పేరెంట్స్ కమిటీ సభ్యులు, గ్రామస్తులు పాల్గొన్నారు.

వైఎస్సార్‌సీపీ నాయకుడు గోళ్ళ మృతి



అవనిగడ్డ: వైఎస్సార్ సీపీ సీనియర్ నాయకుడు గోళ్ళ నాగేశ్వరరావు (67) గుండెపోటుతో బుధవారం మృతి చెందారు. వైఎస్సార్ సీపీ రైతు విభాగం జోనల్ ఇన్‌చార్జి కడవకొల్లు నరసింహారావుకు నాగేశ్వరరావు బావ కాగా ఎంపీటీసీ గోళ్ళ కృష్ణకుమారికి భర్త. విషయం తెలిసిన వెంటనే మాజీ శాసనసభ్యుడు సింహాద్రి రమేష్ బాబు మృతదేహాన్ని సందర్శించి నివాళులర్పించారు.

జిల్లా కేంద్ర గ్రంథాలయంలో ప్రపంచ పుస్తక దినోత్సవం

మచిలీపట్నంటౌన్: స్థానిక జిల్లా కేంద్ర గ్రంథాలయంలో బుధవారం ప్రపంచ పుస్తక దినోత్సవం జరిగింది. ఈ సందర్భంగా జిల్లా ఉప గ్రంథాలయాధికారి ఎంవీడీటీ నగేష్, గ్రంథాలయ సిబ్బంది పుస్తక ప్రదర్శన ఏర్పాటు చేశారు. కార్యక్రమంలో భారతీయ సాహిత్య పరిషత్ అధ్యక్షుడు కారుమూరి రాజేంద్ర ప్రసాద్, కార్యదర్శి ముదిగొండ శాస్త్రి, అన్నంలాల్ బహదూర్ శాస్త్రి, పలువురు ఉపాధ్యాయులు, డీఎస్సీ అభ్యర్థులు పాల్గొన్నారు.

జయ సింధూనకు సత్కారం



ఘంటసాల: పదవ తరగతి పరీక్ష ఫలితాల్లో మండలస్థాయిలో ప్రథమస్థానం సాధించిన ఘంటసాల గోటకం కాలనీకి చెందిన దేవనబోయిన జయ సింధూనను మాజీ ఎంపీపీ అందె సూర్యభవాని, మాజీ సర్పంచ్ అందె జగదీష్ బుధవారం దుశ్శాలువాతో సత్కరించి నగదును అందించారు. కార్యక్రమంలో విద్యార్థిని తల్లి వరలక్ష్మి పాల్గొన్నారు.

సత్తా చాటిన ప్రభుత్వ పాఠశాలల విద్యార్థులు

పదవ తరగతి పరీక్షల్లో మచిలీపట్నం, పెడన, అవనిగడ్డ నియోజకవర్గాల పరిధిలో ప్రభుత్వ పాఠశాలల విద్యార్థులు అత్యుత్తమ మార్కులు సాధించి ప్రైవేటు పాఠశాలల విద్యార్థులకు దీటుగా నిలిచారు. గత వైఎస్సార్ సీపీ ప్రభుత్వంలో ప్రభుత్వ పాఠశాలల్లో మెరుగైన వసతులు కల్పించడంతో పాటు విద్యా ప్రమాణాలు పెంచిన ఫలితంగా విద్యార్థులు అత్యుత్తమ ఫలితాలు సాధించగలిగారు.

చల్లపల్లి మండలంలో జ్ఞాన నాగ సంజనకు ప్రథమస్థానం



బత్తుల బ్యూలా పాలవెల్లి (575) | కూనపరెడ్డి సాయికీర్తి (574) | గాలి శశికళ, (574) | చల్లా జ్ఞాన నాగసంజన (596) | అంకం మోక్షిత రేష్మ (594)



బళ్లా నాగసాయి కీర్తన (594) | సిద్దెల డైసిశ్రీ, (593) | బడా ద్రాక్షాయణి (593)

చల్లపల్లి: 10వ తరగతి పరీక్ష ఫలితాల్లో చల్లపల్లి మండలంలోని ప్రభుత్వ, ప్రయివేటు పాఠశాలలకు చెందిన విద్యార్థినీ, విద్యార్థులు సత్తా చాటారు. ప్రభుత్వ పాఠశాలల్లో మండల స్థాయిలో 575 అత్యధిక మార్కులు సాధించగా, ప్రయివేటు పాఠశాలల్లో 596 అత్యధిక మార్కులు సాధించారు. చల్లపల్లి మండలంలో ప్రభుత్వ పాఠశాలలకు చెందిన మొత్తం 329 మంది పరీక్షలు రాయగా వారిలో 263 మంది(80శాతం) ఉత్తీర్ణత సాధించారు. వీరిలో 59 మంది విద్యార్థినీ, విద్యార్థులు 500కు పైగా మార్కులు సాధించడం విశేషం. వీరిలో బత్తుల బ్యూలా పాలవెల్లి(జెడ్పీహెచ్ఎస్ చల్లపల్లి) 575 మార్కులు, కూనపరెడ్డి సాయికీర్తి(జెడ్పీహెచ్ఎస్ మాజేరు), గాలి శశికళ(జెడ్పీహెచ్ఎస్ చల్లపల్లి) 574, కొల్లు సిరి(ఏపీఎస్‌డబ్ల్యూఆర్ఎస్-చల్లపల్లి) 551 మార్కులు సాధించి ప్రభుత్వ పాఠశాలల్లో మండల స్థాయిలో మొదటి మూడు స్థానాల్లో నిలిచారు. ఇక ప్రయివేటు పాఠశాలల విషయానికి వస్తే మండలం మొత్తంలో 491 మంది పరీక్షకు హాజరు కాగా వారిలో 485 మంది(99 శాతం) ఉత్తీర్ణత సాధించారు. వీరిలో చల్ల జ్ఞాననాగ సంజన(శ్రీచైతన్య) 596 మార్కులు సాధించి మండల స్థాయిలో ప్రథమ స్థానంలో నిలిచింది. అంకం మోక్షిత రేష్మ(శ్రీచైతన్య)594, బళ్ల నాగసాయి కీర్తన(విజయ కాన్వెంట్) 594 మార్కులతో ద్వితీయ స్థానంలో, సిద్దెల డొసిశ్రీ, బడా ద్రాక్షాయణి(శ్రీచైతన్య)లు 593 సాధించి తృతీయ స్థానంలో నిలిచారు. తుమ్మా సింధూ(సెయింట్ మదర్ థెరిస్సా) 590, మేకా హాసిని(ఎన్టీఆర్ మోడల్ స్కూల్) 586, రెడ్రౌతు మహీధర్(నాగార్జున పబ్లిక్ స్కూల్) 586, మాచర్ల నాగ యమున(విజయ టి.ఎం.) 575, నీలా నేతన్(చల్లపల్లి పబ్లిక్ స్కూల్) 569 మార్కులతో ఆయా స్కూల్స్‌లో అత్యుత్తమ మార్కులు సాధించి సత్తా చాటుకున్నారు.

పెడన మండల టాపర్ భువనేశ్వరి



పుప్పాల భువనేశ్వరి (589) | యర్రంశెట్టి జాహ్నవి (582) | కొండవీటి రేవతి(579) | ఉమ్మిటి నాగలలిత(588) | కేదారి లక్ష్మీసుమ(586)

పెడన: పదో తరగతి పరీక్షల ఫలితాల్లో మండలంలో 71 శాతం ఉత్తీర్ణత సాధించినట్లు పెడన ఎంఈవో-2 వైవీ హరనాథ్ తెలిపారు. మండల వ్యాప్తంగా ఏడు జడ్పీహెచ్ఎస్‌లు, ఒక గురుకుల పాఠశాల నుంచి 445 మంది విద్యార్థులు హాజరవగా 318 మంది ఉత్తీర్ణులయ్యారన్నారు. ప్రభుత్వ గుర్తింపు పొందిన ప్రైవేటు పాఠశాలల నుంచి 129 మందికి గాను 124 మంది ఉత్తీర్ణులై 94 శాతం సాధించారని తెలిపారు. మండల వ్యాప్తంగా 77 శాతం ఉత్తీర్ణత సాధించారన్నారు. చెన్నూరు జెడ్పీహెచ్ఎస్ విద్యార్థిని పుప్పాల భువనేశ్వరి 589 మార్కులు సాధించి మండలంలో టాపర్‌గా నిలిచింది. ఇదే హైస్కూలు నుంచి యర్రంశెట్టి జాహ్నవి 582తో ద్వితీయ స్థానం, కొండవీటి రేవతి 579 మార్కులతో తృతీయ స్థానంలో నిలిచారని ఎంఈవో పేర్కొన్నారు. బీజీకే జెడ్పీహెచ్ఎస్‌లో బి.శరణ్య 577, జి శివతేజ 562, బల్లిపర్రు గురుకులం విద్యార్థినులు జె అలేఖ్య(571), పి.ఇందు ప్రియ(570), జెడ్పీహెచ్ఎస్ తోటమూలలో కేఎస్ వెంకట్(561), పి.హేమలత(556), జెడ్పీహెచ్ఎస్ దేవేంద్రలో డి.సంధ్య(560), జెడ్పీహెచ్ఎస్ పెనుమల్లిలో పి.నాగపల్లవి(558), జెడ్పీహెచ్ఎస్ నందిగామలో కె.రోహిత్(554) అత్యుత్తమ మార్కులు సాధించారు.

ప్రైవేటు పాఠశాలల్లో...

పట్టణంలోని విశ్వభారతి హైస్కూలు విద్యార్థిని ఉమ్మిటి నాగలలిత 588 మార్కులతో మండలంలో ద్వితీయ స్థానంలో నిలిచింది. ఇదే పాఠశాల నుంచి కేదారి లక్ష్మీ సుమ 586 మార్కులతో తృతీయ స్థానం పొందింది. కళాంజలి హైస్కూలులో కె లక్ష్మీ దుర్గ(563), పి సాయిలలితేష్(558), ఆర్ లక్ష్మీ (556) అత్యధిక మార్కులు సాధించినట్లు ప్రిన్సిపాల్ కె.దిలీప్‌కుమార్ తెలిపారు. శ్యామలా హైస్కూలు విద్యార్థిని డి. దీపిక (573), ఎస్.ఝాన్సీ లక్ష్మి 553 సాధించినట్లు ప్రిన్సిపాల్ బీవీవీ నాగలక్ష్మి తెలిపారు.

బంటుమిల్లిలో...



విన్నకోట సాయి లక్ష్మీదుర్గ (579) | బి.రామ్‌తేజ (574) | దగూరి రామ్‌చరణ్ (593) | భీమనాతి శ్రీవల్లి (592) | షేక్ సఫియా రోషన్ (592)



ఎ.హనీశ్రీ (587) | వి.దేదీప్య (587) | విఘ్నేష్‌శివసాయి (583) | బుద్దన లక్ష్మీ తేజస్విని (582)

బంటుమిల్లి: మండల పరిధిలోని పలు ప్రభుత్వ పాఠశాలల విద్యార్థులు పదవ తరగతి పరీక్షల్లో ఉత్తమ ఫలితాలు సాధించారని ఎంఈఓ బి.త్రిపురసుందరీదేవి తెలిపారు. పెందుర్రు పాఠశాల విద్యార్థిని విన్నకోట సాయిలక్ష్మీదుర్గ 579 మార్కులు సాధించి బంటుమిల్లి, కృత్తివెన్ను మండలాల్లో ప్రథమ స్థానంలో నిలిచింది. చోరంపూడి, బంటుమిల్లి, కంచడం జెడ్పీహెచ్ఎస్ విద్యార్థులు బి.రామ్‌తేజ 574, పామర్తి జోషిక 573, చల్లా విశ్వనాథ్ 572 మార్కులు సాధించారు. మండలంలోని 10 ఉన్నత పాఠశాలలు దాదాపు 80 శాతం ఉత్తీర్ణత సాధించినట్లు ఆమె పేర్కొన్నారు.

నియోజకవర్గ స్థాయిలో ప్రతిభ చాటిన సెయింట్ జాన్స్ పాఠశాల

స్థానిక సెయింట్ జాన్స్ ఇంగ్లిష్ మీడియం పాఠశాల విద్యార్థులు పెడన నియోజకవర్గ స్థాయిలో మొదటి మూడు స్థానాలు సాధించారని పాఠశాల డైరెక్టర్ సాబూజాన్ తెలిపారు. 593 మార్కులతో దగూరి రామ్‌చరణ్ ప్రథమ స్థానం, 592 మార్కులతో షేక్ సఫియారోషన్, భీమనాతి శ్రీవల్లి, బుద్దన వెంకటలక్ష్మి ద్వితీయ, తృతీయ స్థానాలు సాధించారు. స్థానిక కొమ్మారెడ్డి ఇంగ్లిష్ మీడియం పాఠశాలకు చెందిన ఎ.హనీశ్రీ , వి.దేదీప్య 587, విఘ్నేష్‌శివసాయి 583, టి.యుగేంధరవర్మ 582, బి.రాజశ్రీ 580 మార్కులు సాధించినట్టు పాఠశాల డైరెక్టరు కె.కిషోర్ తెలిపారు.

ఘంటసాలలో...



జయ సింధూన (573) | కంచర్ల చరణ్ తేజ(567) | కోడి సౌమ్యశ్రీ (565)

ఘంటసాల: ఘంటసాల జెడ్పీ హైస్కూల్‌కు చెందిన విద్యార్థిని దేవనబోయిన జయ సింధూన 573 మార్కులతో మండలంలో ప్రథమ స్థానం సాధించింది. అదే పాఠశాల విద్యార్థి కంచర్ల చరణ్ తేజ 567 మార్కులతో ద్వితీయ స్థానం, శ్రీకాకుళం జెడ్పీ హైస్కూల్‌కు చెందిన కోడి సౌమ్యశ్రీ 565 మార్కులతో తృతీయ స్థానం సాధించినట్లు ఘంటసాల ఎంఈవో 2 ఎండీ మోమిన్ తెలిపారు. మండలం మొత్తంలో 194 మంది పరీక్షలు రాయగా 156 మంది ఉత్తీర్ణత సాధించారన్నారు.

కృత్తివెన్నులో...



మౌనిక (567) | ఎస్‌వీఎన్ఎస్. దీపిక (565) | నున్న సునీత లక్ష్మి (564)

కృత్తివెన్ను: పదవతరగతి పరీక్ష ఫలితాలలో కృత్తివెన్ను మండలంలో 403 మంది పరీక్షలు రాయగా వారిలో 322 మంది ఉత్తీర్ణులై 80 శాతం ఉత్తీర్ణత సాధించినట్లు ఎంఈవో ప్రసాదరావు తెలిపారు. చినపాండ్రాక పాఠశాల విద్యార్థిని గరికముక్కు మౌనిక 567 మార్కులతో మండలంలో ప్రథమస్థానం, చినగొల్లపాలెం పాఠశాల విద్యార్థిని ఎస్‌వీఎన్ఎస్ దీపిక 565 మార్కులతో ద్వితీయస్థానం, సంగమూడి పాఠశాల విద్యార్థిని నున్న సునీత లక్ష్మి 564 మార్కులతో తృతీయస్థానం సాధించారన్నారు.

అవనిగడ్డలో...



అబ్దుల్ రజాక్ (589) | నల్లూరి జోయల్ (581)

అవనిగడ్డ: పులిగడ్డ గురుకుల పాఠశాలలో పదవ తరగతి ఫలితాల్లో నూరు శాతం ఉత్తీర్ణత సాధించారు. మొత్తం 73 మంది పరీక్షలకు హాజరుకాగా 73 మంది ఉత్తీర్ణత పొందారు. ఈ స్కూల్‌కు చెందిన సయ్యద్ అబ్దుల్ రజాక్ 589 మార్కులతో ప్రథమ స్థానంలో నిలిచారు. ఏడుగురు విద్యార్థులు 575 నుంచి 589 మార్కులు సాధించారు. స్థానిక ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో 75 శాతం ఉత్తీర్ణత సాధించగా ఈ స్కూల్‌కు చెందిన నల్లూరి జోయల్ 581 మార్కులు సాధించారు.

గూడూరు మండలంలో...



నాగ శివ విఘ్నేష్(586) | ఎ.దేవీప్రియ (583) | చింతా తపస్వి (579)

గూడూరు: పదవ తరగతి పరీక్ష ఫలితాలలో గూడూరు మండలం 77.1 శాతం ఉత్తీర్ణత సాధించినట్లు ఎంఈఓ-1 బీఎస్‌సీ శేఖర్‌సింగ్ తెలిపారు. మండలంలో 402 మంది విద్యార్థులు పరీక్షలకు హజరుకాగా 310 మంది ఉత్తీర్ణులయ్యారు. కప్పలదొడ్డి జెడ్పీ ఉన్నత పాఠశాలకు చెందిన ఉమ్మిటి నాగశివ విఘ్నేష్ మండలంలో అత్యధికంగా 586 మార్కులు సాధించి ప్రథమస్థానంలో నిలిచారు. మల్లవోలు జెడ్పీ ఉన్నత పాఠశాల విద్యార్థిని ఎ.దేవీప్రియ 583 మార్కులతో ద్వితీయ స్థానం, గూడూరు జెడ్పీ హైస్కూలు విద్యార్థిని చింతా తపస్వి 579 మార్కులతో తృతీయ స్థానం సాధించినట్లు ఆయన వెల్లడించారు.

నాగాయలంక మండలంలో...



గాయత్రి శ్రీసహస్ర (581) | మండలి పవిత్ర (574) | పులిగడ్డ అలేఖ్య (571)

నాగాయలంక: నాగాయలంక మండలంలోని అయిదు ప్రభుత్వ పాఠశాలల్లో పది పరీక్షలు రాసిన 267మందిలో 201మంది ఉత్తీర్ణతతో 75శాతం ఫలితాలు సాధించినట్లు మండల విద్యాశాఖాధికారి అన్నపరెడ్డి రామారావు బుధవారం ప్రకటించారు. వీరిలో తలగడదీవి హైస్కూలు విద్యార్థిని భోగాది గాయత్రి శ్రీసహస్ర 581 మార్కులు సాధించి మండలంలో ప్రథమస్థానంలో నిలిచింది. అదే పాఠశాల విద్యార్థినులు మండలి పవిత్ర 574, పులిగడ్డ అలేఖ్య 571మార్కులతో అగ్రగామిగా నిలిచారు. నాగాయలంక జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల ప్లస్‌లో పరీక్షకు హాజరైన 118మందిలో 91మంది విద్యార్థులు ఉత్తీర్ణతతో 77శాతం ఫలితాలు పొందగా మత్తి వెంకట లిప్సిక 568, నాయుడు యశ్వంత్ 565, తంగెళ్ళమూడి యామిని 563 మార్కులు సాధించారు. మండలంలోని భావదేవరపల్లి జెడ్పీ హైస్కూలు విద్యార్థులు 62శాతం, ఏటిమొగ హైస్కూలులో 70శాతం, ఎదురుమొండిలో 48శాతం ఫలితాలు పొందారు. ప్రైవేటు స్కూల్స్‌లో స్కాలర్స్ ఇంగ్లిష్ మీడియం హైస్కూలు విద్యార్థి చెరుకూరి సంజయ్ 583మార్కులు సాధించాడు.

కోడూరులో...



ఇమడాబత్తిన పల్లవి (584) | అప్పికట్ల భవిత (581) | బత్తుల ప్రవల్లిక (578)

కోడూరు: పది పరీక్ష ఫలితాల్లో కోడూరులోని ప్రభుత్వ పాఠశాలల విద్యార్థులు సత్తా చాటారు. స్వతంత్రపురం జెడ్పీ పాఠశాలకు చెందిన ఇమడాబత్తిన పల్లవి 584 మార్కులు, అప్పికట్ల భవిత 581, బత్తుల ప్రవల్లిక 578 మార్కులు సాధించి ప్రతిభ కనబర్చారు. కోడూరు జెడ్పీ పాఠశాలకు చెందిన విస్సంశెట్టి ప్రణతి శంకర్ 563, గోలి శివమణికంఠ 557, లింగారెడ్డిపాలెం జెడ్పీ పాఠశాలకు చెందిన కె.స్టెల్లా 551, కె.లోకేష్ 550, సాలెంపాలెం జెడ్పీ పాఠశాలకు చెందిన సీహెచ్ సాయిరామ్ 565 మార్కులు సాధించారు. మండలంలోని ఆరు జెడ్పీ పాఠశాలల నుంచి 176మంది విద్యార్థులు పరీక్షలకు హాజరు కాగా 130 మంది ఉత్తీర్ణత సాధించారని ఎంఈఓ టి.వి.ఎం.రామదాసు తెలిపారు.

పదో తరగతి పరీక్ష ఫలితాల్లో కోడూరు 'లక్ష్య' పాఠశాలకు చెందిన గుడివాక జూనిస్ 588 మార్కులు సాధించి మండలం ఫస్ట్‌గా నిలిచింది. జరుగు దానియేలు, షేక్ మోహాషిన్ 587 మార్కులు సాధించి మండలస్థాయిలో ద్వితీయ స్థానంలో నిలిచారు. 586 మార్కులతో చిట్టిప్రోలు నిఖిల్ తృతీయ స్థానం కైవసం చేసుకున్నాడు. 585 మార్కులతో కంచర్లపల్లి రమ్య సహస్ర, 584 మార్కులతో బెల్లంకొండ విఘ్నేష్, 583 మార్కులతో బెల్లంకొండ పవన్‌కుమార్, 580 మార్కులతో కారంకి ఉమామహేశ్వరి సత్తా చాటారు. పాఠశాల నుంచి 70మంది విద్యార్థులు పరీక్షకు హాజరు కాగా 34మంది విద్యార్థులు 500కు పైగా మార్కులు సాధించినట్లు పాఠశాల డైరెక్టర్లు విస్సంశెట్టి శివనాగరాజు, సుబ్రహ్మణ్యం తెలిపారు. మండలంలోని రవితేజ పాఠశాలకు చెందిన కొరివి శృతికార్తీక్ 582 మార్కులతో సత్తా చాటాడు. లిటిల్ ఫ్లవర్ పాఠశాలకు చెందిన బి.నాగశ్రీ 568 మార్కులు, ఎ.భార్గవ్ 558, శ్రీబాలభానుకు చెందిన ఎం.విజ్ఞతులసి 568 మార్కులు, జీవీ అకాడమీకి చెందిన పి.మోహిత్‌కుమార్ 553 మార్కులు సాధించారు.



గుడివాక జూనిస్ (588) | జరుగు దానియేలు(587) | షేక్ మోహాషిన్ (587) | చిట్టిప్రోలు నిఖిల్ (586) | కొరివి శృతికార్తీక్ (582)

మచిలీపట్నంలో మోనిక టాపర్



ఎ.మోనిక (595) | ఎస్.తేజశ్రీ (592) | ఎ.లిఖిత (588)

మచిలీపట్నంటౌన్: పది పరీక్ష ఫలితాల్లో మచిలీపట్నం నియోజకవర్గంలోని ప్రభుత్వ, మున్సిపల్, జిల్లా పరిషత్ పాఠశాలల విద్యార్థులు ప్రతిభ చాటారు. నియోజకవర్గంలోని ప్రభుత్వ పాఠశాలల నుంచి 1340 మంది విద్యార్థులు పరీక్షలకు హాజరు కాగా వీరిలో 1016 మంది ఉత్తీర్ణులై 76 శాతం ఉత్తీర్ణత సాధించారు. నగరంలోని వలందపాలెంలోని బీసీ బాలికల గురుకుల పాఠశాలలో చదివిన ఎ. లిఖిత 588 మార్కులు సాధించింది. చిలకలపూడి పాండురంగ మున్సిపల్ హైస్కూల్ విద్యార్థిని ఎండీ మెహరజున్నీసా 581, దేశాయిపేట మున్సిపల్ హైస్కూల్ విద్యార్థిని ఎస్.షణ్ముఖరాణి 576 మార్కులు సాధించారు.

ఈకే బాలభాను స్కూల్ విద్యార్థుల ప్రతిభ

ఈడేపల్లిలోని మాస్టర్ ఈకే బాలభాను విద్యాలయం విద్యార్థిని ఎ.మోనిక 595 మార్కులు సాధించి నగరంలోనే ప్రథమ స్థానాన్ని సాధించింది. ఇదే విద్యాలయంకు చెందిన ఎస్.తేజశ్రీ 592 మార్కులతో ద్వితీయ స్థానం సాధించింది. ఈ విద్యాలయంకు చెందిన 16 మంది 550కు పైగా మార్కులు సాధించారు.



ఎండీ మెహరజున్నీసా (581)

మోపిదేవి మండలంలో...



దాసి బ్యూల (581) | నాగశివజ్యోతి (578) | కంచర్ల చేతన సౌమ్య(572)

మోపిదేవి: పదో తరగతి పరీక్ష ఫలితాల్లో మండలంలోని మోపిదేవి జెడ్పీ పాఠశాల విద్యార్థిని దాసి బ్యూల 581 మార్కులు సాధించి మండలంలో ప్రథమ స్థానంలో నిలిచింది. మండలంలో 318 మంది విద్యార్థులు పరీక్షలకు హాజరు కాగా 272 మంది ఉత్తీర్ణతతో 86 శాతం విజయం సాధించినట్లు ఎంఈవో దుర్గాసాగర్ తెలిపారు. మండలంలో ప్రథమ, ద్వితీయ, తృతీయ స్థానాలు మోపిదేవి జెడ్పీపాఠశాల విద్యార్థులు కైవశం చేసుకున్నారని చెప్పారు. ప్రథమ స్థానంలో బ్యూల, ద్వితీయ స్థానంలో పామర్తి నాగశివ జ్యోతి(578), తృతీయ స్థానంలో కంచర్ల చేతన సౌమ్య(572) మార్కులు సాధించినట్లు తెలిపారు. వెంకటాపురం జెడ్పీ పాఠశాల, పెదకళ్లేపల్లి ఎస్‌డీఎస్ఎన్‌డీఎస్ పాఠశాల నూరుశాతం ఉత్తీర్ణత సాధించినట్లు వివరించారు.

ఆశ్రమ పాఠశాలలో 15 మందికి గాను 13 మంది ఉత్తీర్ణతతో 87 శాతం ఉత్తీర్ణత పొందినట్లు పాఠశాల వసతి గృహ వార్డెన్ లంకేశ్వరరావు వెల్లడించారు. స్థానిక మహాత్మాజ్యోతిబాపూలే గురుకుల పాఠశాలలో 66 మంది పరీక్షలకు హాజరు కాగా 64 మంది ఉత్తీర్ణతతో 97 శాతం ఉత్తీర్ణత సాధించినట్లు పాఠశాల ప్రిన్సిపాల్ కె.వీర రవి తెలిపారు. గురుకులంలో ప్రథమ స్థానంలో చిప్పల రాహుల్(567), తేజావతు ప్రశాంత్(567), ద్వితీయ స్థానంలో జర్రిపోతుల ఆదీప్(566), తృతీయం వల్లభనేని దినేష్ వర్మ(558) మార్కులు సాధించినట్లు వివరించారు.

బడేవారిపాలెంలో బాలురు మొత్తం ఫెయిల్

కోడూరు: పదో తరగతి పరీక్ష ఫలితాల్లో మండలంలోని బడేవారిపాలెం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల నుంచి పరీక్ష రాసిన ఆరుగురు బాలురు ఫెయిల్ అయ్యారు. బాలికలు తొమ్మిది మంది లో ఒకరు తప్పారు. పాఠశాల ఉపాధ్యాయుల పనితీరుపై విమర్శలు వ్యక్తమవుతున్నాయి.

ఉగ్రవాద దాడికి నిరసనగా ప్రదర్శన

మచిలీపట్నంటౌన్: కశ్మీర్‌లోని పెహల్గామ్ పర్యాటక ప్రాంతంలో పర్యాటకులపై జరిగిన హేయమైన ఉగ్రవాద దాడిని ఆల్ ఇండియా ఇన్సూరెన్స్ ఎంప్లాయిస్ అసోసియేషన్ మచిలీపట్నం డివిజన్ శాఖ బుధవారం తీవ్రంగా ఖండించింది. స్థానిక ఎల్ఐసీ మచిలీపట్నం డివిజనల్ కార్యాలయం వద్ద ఆ సంఘ నాయకులు నిరసన ప్రదర్శన నిర్వహించారు. కార్యక్రమాన్ని ఉద్దేశించి ఇన్సూరెన్సు కార్పొరేషన్ ఎంప్లాయిస్ యూనియన్ మచిలీపట్నం డివిజన్ ప్రధానకార్యదర్శి జి.కిషోర్‌కుమార్ మాట్లాడుతూ ఈ హింసాత్మక సంఘటనలో ఎల్ఐసీ ఇండోర్ డివిజన్ బ్రాంచ్ మేనేజర్, ఎల్ఐసీ ఏజెంట్‌తో సహా 26 మంది అమాయక ప్రజల ప్రాణాలు కోల్పోయారని అన్నారు. నిరసన ప్రదర్శనలో యూనియన్ నాయకులు ఎల్.రాజశేఖర్, డి.వాసు, వై.స్వామినాథ్, క్లాస్ వన్ ఆఫీసర్స్ అసోసియేషన్ నాయకులు ఇ.వి. రజనీకాంత్ పాల్గొన్నారు.



కొవ్వొత్తుల ర్యాలీలో పాల్గొన్న ఎమ్మెల్యే బుద్ధ ప్రసాద్

బందరు హిందూ బంధువుల ఆధ్వర్యంలో...

బందరు హిందూ బంధువుల ఆధ్వర్యంలో బుధవారం రాత్రి నగరంలో నిరసన ర్యాలీ నిర్వహించారు. కార్యక్రమంలో అనిల్, గద్దం రాజు, అభినందన, బీజేపీ నాయకులు పాల్గొన్నారు.

చల్లపల్లి: పెహల్గామ్‌లో జరిగిన ఉగ్రదాడికి నిరసనగా స్థానిక పంచముఖ ఆంజనేయస్వామి గుడి వద్ద బుధవారం రాత్రి జనసేన నాయకుల ఆధ్వర్యంలో కొవ్వొత్తుల ర్యాలీ నిర్వహించారు. కార్యక్రమంలో జనసేన పార్టీ నాయకులు బొందలపాటి వీరబాబు, అడపా రవి, పినిశెట్టి నిరంజన్, మణికంఠ, గోవాడ రాము, మిరియాల జితేంద్ర, పసుపులేటి రవి తదితరులు పాల్గొన్నారు.

అవనిగడ్డ: కశ్మీర్‌లో ఉగ్రదాడిని నిరసిస్తూ శాసనసభ్యుడు మండలి బుద్ధప్రసాద్ ఆధ్వర్యంలో బుధవారం అవనిగడ్డలో కొవ్వొత్తుల ర్యాలీ నిర్వహించారు. పార్టీ కార్యాలయం నుంచి వంతెన సెంటర్ వరకు ర్యాలీ సాగింది. కార్యక్రమంలో ఏఎంసీ చైర్మన్ కొల్లూరి వెంకటేశ్వరరావుతో పాటు కూటమి నేతలు పాల్గొన్నారు.

మోపిదేవి: జమ్ము కశ్మీర్‌లో హిందువులపై జరిగిన ఉగ్రదాడిని ఖండిస్తూ కూటమి ఆధ్వర్యంలో బుధవారం కొవ్వొత్తులతో మోపిదేవి ప్రధాన గుడి సెంటర్లో నిరసన తెలిపారు.

ప్రజలకు మెరుగైన సేవలు అందిస్తాం

పోస్ట్ మాస్టర్ జనరల్ డీవీఎస్ఆర్ మూర్తి

మచిలీపట్నంరూరల్: పోస్టల్ డిపార్ట్‌మెంట్ ద్వారా సాంకేతిక పరిజ్ఞానాన్ని అందిపుచ్చుకుని ప్రజలకు మెరుగైన సేవలు అందించేందుకు చర్యలు తీసుకుంటున్నట్లు విజయవాడ రీజియన్ పోస్ట్ మాస్టర్ జనరల్ డీవీఎస్ఆర్ మూర్తి అన్నారు. కృష్ణా విశ్వవిద్యాలయంలోని సెమినార్ హాలులో బుధవారం సాయంత్రం డివిజనల్ ఎక్సలెన్స్ అవార్డులను పోస్టల్ సిబ్బందికి అందజేశారు. మార్చి 23, 24 తేదీల్లో రూ.1.60 కోట్ల ప్రీమియంను పోస్టల్ లైఫ్ ఇన్సూరెన్స్ ద్వారా సేకరించిన 150 మంది సిబ్బందిని సత్కరించారు. కార్యక్రమంలో పోస్టల్ సూపరింటెండెంట్ బి.శ్రీనివాసరావు పాల్గొన్నారు.

ఎస్టీ, ఓబీసీ విద్యార్థుల నుంచి దరఖాస్తుల ఆహ్వానం

మచిలీపట్నంటౌన్: స్థానిక పీఎం శ్రీ కేంద్రీయ విద్యాలయంలో రెండో తరగతి నుంచి 8 తరగతి వరకు ఖాళీగా ఉన్న ఎస్టీ, ఓబీసీ సీట్లకు అర్హులైన విద్యార్థుల నుంచి దరఖాస్తులు ఆహ్వానిస్తున్నట్లు విద్యాలయం ప్రిన్సిపాల్ మహమ్మద్ ఆసిఫ్ హుస్సేన్ బుధవారం ఒక ప్రకటనలో తెలిపారు. అభ్యర్థులు వారి సర్టిఫికెట్లతో విద్యాలయం పనివేళల్లో సంప్రదించి దరఖాస్తులను స్వీకరించి వాటిని పూర్తి చేసి తిరిగి ఈనెల 29 లోగా సమర్పించాలన్నారు. మరిన్ని వివరాలకు కార్యాలయ పనివేళల్లో విద్యాలయం కార్యాలయాన్ని సంప్రదించాలని కోరారు.